# భారత రవాణా వ్యవస్థ

భారత రహదారి వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్ద రహదారి వ్యవస్థల్లో ఒకటి. దేశంలో రహదారులు సరాసరిన 41 లక్షల కిలోమీటర్లు విస్తరించి ఉన్నాయి. ఈ వ్యవస్థలోకి ప్రధానమైన జాతీయ రహదారులు, రాష్ట్ర ప్రధాన రహదారులు, ఇతర జిల్లా రహదారులు, గ్రామీణ రహదారులు వస్తాయి. జాతీయ రహదారులు కేంద్రం నిర్వహణలో ఉంటాయి. మొత్తం రహదారి వ్యవస్థలో జాతీయ రహదారులు కేవలం 2 శాతం మాత్రమే. అయినప్పటికీ మొత్తం రవాణాలో 40 శాతం ఈ రహదారుల మీదుగానే సాగుతుంది.

## రోడ్డు రవాణా (Roadways)

| | |
|---|---|
| అతిపెద్ద రోడ్డు రవాణా వ్యవస్థ కలిగిన దేశాల్లో భారతదేశ స్థానం | – 3వ స్థానం |
| దేశంలో మొత్తం జాతీయ రహదారులు | – 212 |
| మొత్తం జాతీయ రహదారుల పొడవు | – 70,934కి.మీ |
| దేశంలో అతి పొడవైన జాతీయ రహదారి | – ఎన్.హెచ్. – 7 (2369 Km) |
| రెండవ అతిపెద్ద రహదారి | – ఎన్.హెచ్. – 6 (1949 Km) |
| అతి చిన్న రహదారి | – ఎన్.హెచ్. – 56A (13 Km) |
| రెండవ అతి చిన్న రహదారి (కరీంగంజ్–బంగ్లాదేశ్ సరిహద్దు) | – ఎన్.హెచ్. – 151 (14 Km) |
| రాష్ట్ర రహదారులు | – 1,33,000 కి.మీ |
| ప్రధాన/ ఇతర జిల్లా రహదారులు | – 37,17,000 కి.మీ. |
| గ్రామీణ రోడ్లు | – 26,50,000 కి.మీ. |

జాతీయ రహదారులను వాటి వెడల్పు ఆధారంగా విభజిస్తారు. సాధారణంగా సింగిల్ లైన్ జాతీయ రహదారి వెడల్పు 3.75 మీటర్లు ఉంటుంది. అదే రెండు లేదా అంతకంటే ఎక్కువ లైన్ల రహదారి వెడల్పు 3.5 మీటర్లు ఉంటుంది. మొత్తం రోడ్డు రవాణా వ్యవస్థలో జాతీయ రహదారుల వాటా కేవలం 1.7 శాతం మాత్రమే. ఈ రహదారుల నిర్మాణం, పునరుద్ధరణను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(NHAI) నిర్వహిస్తోంది. NHAI ఆధ్వర్యంలో National Highways Development Programmeను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణను చేపట్టడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

**స్వర్ణ చతుర్భుజి (Golden Quadrilateral):** దీనిలో భాగంగా నాలుగు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కలకత్తా నగరాలను కలుపుతూ 5,846 కి.మీ పొడవునా జాతీయ రహదారుల విస్తరణ చేపడతారు. 2012 మే 31 నాటికి దీని నిర్మాణం పూర్తయింది.

**ఉత్తర–దక్షిణ, తూర్పు–పడమర కారిడార్(North-South–East-West Corridor):** జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ నుంచి కన్యాకుమారి(4000 కి.మీ), గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి అస్సాంలోని సిల్చర్ (3,300 కి.మీ.) వరకు ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి ఉద్దేశించింది. దీని మొత్తం పొడవు 7,300 కి.మీ. మే 31, 2012 నాటికి 6,025 కి.మీ మేర రోడ్డు విస్తరణ పూర్తయింది. 2012 మే 31 నాటకి భారతదేశంలో 15800 కి.మీ మేర 4 లేన్ల రోడ్డు నిర్మాణం ఉపయోగంలో ఉంది.

మొత్తం రహదారి వ్యవస్థలో 28 శాతం సింగిల్ లైను రహదారులు, 53.5 శాతం డబుల్ లైన్ రహదారులు, 18.5 శాతం నాలుగు/ఎనిమిది లైన్ల రహదారులు వ్యాపించి ఉన్నాయి. మొత్తం సరుకు రవాణాలో 60 శాతం, ప్రయాణీకుల రవాణాలో 87.4 శాతం రహదారుల ద్వారానే జరుగుతోంది. రవాణా వాహనాల సంఖ్య సాలీనా 10 శాతం ( 2001–2002 నుంచి 2005–2006) పెరుగుతూ వస్తోంది. మొత్తం రవాణాలో రహదారి రవాణా శాతం పెరుగుతూ వస్తోంది. 1950–51లో మొత్తం రహదారి రవాణాలో సరుకు రవాణా 13.8 శాతం, ప్రయాణీకుల రవాణా 15.4 శాతం ఉండగా, అది 2005–06 నాటికి వరుసగా 60 శాతం, 87.4 శాతానికి పెరిగింది.

## జాతీయ రహదారులు-వివరాలు

### రాష్ట్రంలో జాతీయ రహదారుల వివరాలు

ఎన్.హెచ్. –4 : చెన్నై, బెంగళూరు, పలమనేరు, చిత్తూరు మీదుగా తమిళనాడులో ప్రవేశిస్తుంది. రాష్ట్రంలో ఈ రహదారి పొడవు 83 కి.మీ.

ఎన్.హెచ్. – 5 : కోల్‌కతా, చెన్నైలను కలుపుతుంది. నెల్లూరు జిల్లా తడ నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు రాష్ట్రంలో ప్రయాణించే అతి పొడవైన జాతీయ రహదారి ఇది. రాష్ట్రంలో దీని పొడవు 1000 కి.మీ.

ఎన్.హెచ్. – 7 : వారణాసి నుంచి ఆదిలాబాద్, హైదరాబాద్, కర్నూలు, అనంతపురం మీదుగా కన్యాకుమారి వరకు సాగుతుంది. రాష్ట్రంలో దీని పొడవు 753 కి.మీ.

ఎన్.హెచ్. – 9 : మచిలీపట్నం నుంచి విజయవాడ, హైదరాబాద్ మీదుగా ముంబాయి వరకు. రాష్ట్రంలో దీని పొడవు 430 కి.మీ.

ఎన్.హెచ్. – 16 : నిజామాబాద్ నుంచి ఆర్మూర్, జగిత్యాల్ మీదుగా మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుంది. రాష్ట్రంలో దీని పొడవు 220 కి.మీ.

ఎన్.హెచ్. – 18 : కర్నూలు నుంచి కడప మీదుగా చిత్తూరు వరకు. రాష్ట్రంలో ప్రారంభమై రాష్ట్రంలోనే ముగిసే అతి పెద్ద జాతీయ రహదారి. దీని పొడవు 369 కి.మీ.

ఎన్.హెచ్. – 18 ఎ : పూతలపట్టు (ఎన్.హెచ్. 18 నుంచి) తిరుపతి వరకు. దీని పొడవు 42 కి.మీ.

ఎన్.హెచ్. – 43 : సాలూరు (విజయనగరం జిల్లా) నుంచి ప్రారంభమై రామనాథపూరం, విజయనగరం జంక్షన్ మీదుగా ఒడిశా సరిహద్దులోకి ప్రవేశిస్తుంది. రాష్ట్రంలో దీని పొడవు 83 కి.మీ.

ఎన్.హెచ్. – 202 : హైదరాబాద్ నుంచి వరంగల్, వెంకటాపురం మీదుగా చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. దీని పొడవు 244 కి.మీ.

ఎన్.హెచ్. – 63 : గుంతకల్లు, గుత్తి జంక్షన్ మీదుగా కర్ణాటక రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. రాష్ట్రంలో దీని పొడవు 62 కి.మీ.

ఎన్.హెచ్. – 205 : అనంతపురం నుంచి మదనపల్లి, తిరుపతి, మద్రాస్ వరకు. రాష్ట్రంలో దీని పొడవు 368 కి.మీ.

ఎన్.హెచ్. – 214 : కత్తిపూడి (తూర్పు గోదావరి) నుంచి కాకినాడ, రాజోలు, నర్సాపురం మీదుగా పామర్రు వద్ద ఎన్.హెచ్.–9 తో కలుస్తుంది. రాష్ట్రంలో దీని పొడవు 255 కి.మీ.

ఎన్.హెచ్. – 214 ఎ : నర్సాపురం (పశ్చిమ గోదావరి) నుంచి మచిలీపట్నం, అవనిగడ్డ, రేపల్లె , బాపట్ల, ఒంగోలు వరకు. రాష్ట్రంలో దీని పొడవు 255 కి.మీ.

ఎన్.హెచ్. – 219 : మదనపల్లి నుంచి పుంగనూరు, పలమనేరు, కుప్పం మీదుగా తమిళనాడులోకి ప్రవేశిస్తుంది. రాష్ట్రంలో దీని పొడవు 128 కి.మీ.

ఎన్.హెచ్. – 221 : కొండపల్లి (విజయవాడ) వద్ద ప్రారంభమై మైలవరం, తిరువూరు, కొత్తగూడెం, భద్రాచలం మీదుగా చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. రాష్ట్రంలో దీని పొడవు 255 కి.మీ.

ఎన్.హెచ్. – 222 : ఎన్.హెచ్.–7 వద్ద ప్రారంభమై బైంసా మీదుగా నిర్మల్, మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుంది. రాష్ట్రంలో దీని పొడవు 60 కి.మీ.

ఎన్.హెచ్. – 234 : కర్ణాటక సరిహద్దు నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా పరనామ్‌పేట (తమిళనాడు) వరకు. మన రాష్ట్రంలో అతి చిన్న జాతీయ రహదారి. దీని పొడవు 23 కి.మీ.

## రాష్ట్రంలో జాతీయ రహదారులు – కొత్త నెంబర్లు

కేంద్ర ఉపరితల రవాణ మంత్రిత్వ శాఖ జాతీయ రహదారుల నెంబర్లను హేతుబద్దీకరించే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారిన జాతీయ రహదారుల నెంబర్లతో ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

| జాతీయ రహదారి | ప్రస్తుత నెం. | కొత్త నెం. |
|---|---|---|
| చెన్నై–చిత్తూరు–బెంగళూరు రోడ్డు | 4 | 40 |
| చిత్తూరు– కర్నూలు రోడ్డు | 18 | 40 |
| చెన్నై–చిత్తూరు–బెంగళూరు రోడ్డు (కర్ణాటక నుంచి చిత్తూరు వరకు) | 4 | 69 |
| మంగళగిరి–వెంకటగిరి కోట–విల్లుపురం రోడ్డు | 234 | 75 |
| చెన్నై–విజయవాడ–కోల్‌కతా | 5 | 16 |
| వారణాసి–నాగపూర్–హైదరాబాద్–కన్యాకుమారి | 7 | 44 |
| పుణె–హైదరాబాద్–మచిలీపట్నం | 9 | 65 |
| నిజామాబాద్–జబల్‌పూర్ రోడ్డు | 16 | 63 |
| రాయ్‌పూర్–విజయనగరం రోడ్డు | 43 | 26 |
| అంకోలా–గుత్తి రోడ్డు | 63 | 67 |
| హైదరాబాద్–భూపాల్ పట్నం | 202 | 163 |
| విజయవాడ–జగదల్‌పూర్ రోడ్డు | 221 | 30 |
| కళ్యాణ్–నిర్మల్ రోడ్డు | 222 | 61 |
| పూతలపట్టు–తిరుపతి రోడ్డు | 18ఎ | 140 |
| కత్తిపూడి–పామర్రు రోడ్డు (కత్తిపూడి నుంచి దిగమర్రు) | 214 | 216 |
| దిగమర్రు–ఒంగోలు | 214ఎ | 216 |
| కత్తిపూడి–పామర్రు రోడ్డు (పామర్రు నుంచి దిగమర్రు) | 214 | 165 |
| అనంతపురం–చెన్నై రోడ్డు (అనంతపురం నుంచి మదనపల్లి వరకు) | 205 | 42 |
| మదనపల్లి–కృష్ణగిరి రోడ్డు | 219 | 42 |
| అనంతపురం–చెన్నై రోడ్డు (మదనపల్లి నుంచి రేణిగుంట) | 205 | 71 |
| అనంతపురం–చెన్నై రోడ్డు (చెన్నై నుంచి రేణిగుంట వరకు) | 205 | 716 |

| | |
|---|---|
| దేశంలో మొత్తం జాతీయ రహదారులు | – 212 |
| మొత్తం రహదారుల పొడవు | – 70,934 కి.మీ |
| దేశంలో అతి పొడవైన జాతీయ రహదారి | – ఎన్.హెచ్. – 7 (2369 Km) |
| రెండవ అతిపెద్ద రహదారి | – ఎన్.హెచ్. – 6 (1949 Km) |
| అతి చిన్న రహదారి | – ఎన్.హెచ్. – 56A (13 Km) |
| రెండవ అతి చిన్న రహదారి (కరీంగంజ్–బంగ్లాదేశ్ సరిహద్దు) | – ఎన్.హెచ్. – 151 (14 Km) |
| మొట్టమొదటి ఎక్స్‌ప్రెస్ వే | – ముంబై–పుణే మధ్య నిర్మించారు. |
| జాతీయ రహదారులు పొడవు ఎక్కువగా ఉన్న రాష్ట్రం | – మహారాష్ట్ర |
| జాతీయ రహదారులు ఎక్కువ కలిగిన రాష్ట్రం | – ఉత్తరప్రదేశ్ |
| రోడ్డు మార్గాల సాంద్రత ఎక్కువగా గల రాష్ట్రం | – మహారాష్ట్ర |
| రెండవ రాష్ట్రం | – ఉత్తరప్రదేశ్ |
| దేశంలోని మొత్తం ఎక్స్‌ప్రెస్‌వేల సంఖ్య | – 5 |
| ప్రపంచంలో ఎత్తైన రహదారి | – కులుమనాలి(హిమాచల ప్రదేశ్)–లే(కాశ్మీర్) |